
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

రాయలసీమ మాండలికంలో శాంతినారాయణ భాషా వైభవం

అంకే శ్రీనివాసులు
తెలుగు అధ్యాపకులు
ప్రభుత్వ కళాశాల (స్వ),
అనంతపురము.
సెల్: 9652471652
email: ankesreenivas@gmail.com

రాయలసీమ రచయితలు చాలకాలం స్థానిక మాండలికానికి తగినంత గౌరవం ఇవ్వలేదు. సంభాషణలకు మాత్రమే రాయలసీమ మాండలికాన్ని వాడి, కథనానికి, వర్ణనలకు మాత్రం ప్రమాణభాష పేరుతో రాయలసీమేతర భాషాప్రయోగమే చేశారు.

తొలి తెలుగు నవల, తొలి తెలుగు కథ, తొలి తెలుగు ఆధునిక కావ్యం, తొలి ఆధునిక తెలుగు విమర్శ వంటి అనేకమైన ఆధునిక సాహిత్యాంశాలు రాయలసీమ నుండీ ప్రారంభమయినప్పటికీ, రాయలసీమ మాండలికానికి సంపూర్ణ సాహిత్య గౌరవం చాలా ఆలస్యంగా లభించింది.

తొలితరం రచయితలు రాయలసీమ నుడికారాన్ని పరిమితంగా ప్రయోగించారు. సంభాషణల కోసం నుడికారాన్ని వాడి, మిగిలిన కథనమంతా రాయలసీమేతర నుడికారంలోనే రాశారు. ఎనభయ్యవ దశకంలో కథాసాహిత్య సృజనను ప్రారంభించిన యువ రచయితలలో కొందరు భాష విషయంలో ఒక విప్లవాన్ని తీసుకొచ్చారు. వాళ్లు మొత్తం కథనంతా రాయలసీమ మాండలికంలోనే రాయడం ప్రారంభించారు. నామిని, స్వామి, రాసాని, సన్నపురెడ్డి, చక్రవేణు, నరేంద్ర, మహేంద్ర, వీరపల్లివీణావాణి, దాదాహయ్యత్, రామకృష్ణారెడ్డి, శాంతినారాయణ రాయలసీమ మాండలికాన్ని 1980 తర్వాత అందుకున్నారు. వీరిలో కొందరు సరళ మాండలికంలో రాస్తే, శాంతినారాయణ సహజ మాండలికంలో రాశారు. శాంతినారాయణ సాహిత్య ప్రస్థానం అరయ్యవ దశకంలోనే ప్రారంభమైనప్పటికీ కథారచన ప్రస్థానం మాత్రం ఎనభయ్యవ దశకంలో మొదలయ్యింది. రాయలసీమకు ఒక ప్రత్యేక ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక జీవనం ఉన్నదని, నుడికారం ఆధారంగా తేల్చిచెప్పిన దశాబ్దం కూడ అదే! సింగమనేని నారాయణ సంకలించిన "సీమకథలు"లో తొమ్మిది కథలు ఆ దశాబ్దం లోనివే! 2000 సంవత్సరానికి ముందు రాయలసీమ నుండి వచ్చిన కథకులందరూ శ్రామిక కులాల వాళ్ళే! ఒక్క వల్లంపాటి వెంకటసుబ్బయ్య గారు తప్ప.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఆయన విమర్శకుడిగానే ప్రసిద్ధి పొందారు.

ఎనభయ్యవ దశకం నుండి రాయలసీమ దిగువకులాల జీవితం కథల్లోకి ప్రవేశించిన సమయంలోనే ఆ దిగువ కులాల భాష కూడా అదే కాలంలోనే కథల్లోకి ప్రవేశించింది. ప్రఖ్యాత ఆంగ్ల తత్త్వవేత్త Ludwig Uittgenstain చెప్పిన మాటను ఇక్కడ ప్రస్తావించుకోవాలి. "The limits of my language mean limits of my world" (నా భాషా పరిమితులే నా ప్రపంచం యొక్క పరిమితులు)! ఈ మాట ఈ రచయితలందరికీ వర్తిస్తుంది. శాంతినారాయణ గారికీ వర్తిస్తుంది. ఆయన జీవన ప్రపంచమే ఆయన సాహిత్యానికి మూలహేతువు. ఆ జీవనం నుండీ ఆయన భాష కూడా కథల్లోకి ప్రవేశించింది. దిగువ కులమైన ఉప్పర కులంలో జీవించిన శాంతినారాయణ ఉప్పర కులం భాషలోనే మాట్లాడుతారు. ప్రఖ్యాత ఇటాలియన్ సినిమా దర్శకుడు Federico Fellini అన్నట్లు "A different Lanaguge is a different of Life" (భిన్నమైన భాష అంటే భిన్నమైన జీవితం) ఉదా:"సెక్కరవర్తుల లెక్కన, మకురుగా నీలిగే"! 'మకురు' అనే మాటకు పట్టుదల లేదా మొండితనం అని అర్థం. కానీ ఈ పదం యొక్క అర్థపరిణామం ఏమిటంటే 'సోమరితనం'! ఈ అర్థ పరిణామం సోమరైనవాన్ని 'మకురు నాకొడుకు' లేదా మబ్బునాకొడుకు అనే అర్థం మాండలిక ప్రయోగాల్లోకి వచ్చి చేరింది.

'తాళంచెవి' పదం పోర్చుగీసు భాషలోని 'తాళంశావి' పదం నుండీ వచ్చింది. ఇది మిగిలిన ఆంధ్రదేశంలో ఎక్కువగా వ్యవహారంలో ఉంది. కానీ రాయలసీమలో మాత్రం అన్యదేశ్యపదం కాకుండా 'బీగంలప్ప' అనే దేశ్యశబ్దమే స్థిరంగా వుంది. శాంతినారాయణ గారి నుడికార ప్రయోగం ఆధారంగా రాయలసీమ సామాజిక చరిత్రను భాషా పరిణామాన్ని చక్కగా వివరించవచ్చు. దీనికి ఈ శబ్దం మంచి ఉదాహరణ! అటువంటి పరిణామశబ్దాలు శాంతినారాయణ గారి ప్రయోగాల్లో విస్తారంగా లభిస్తాయి. అవి రాయలసీమ మాండలికం యొక్క ఉనికిని ఎంతో చక్కగా చాటుతాయి. ఉదా: మెడపట్ల / మెడపట్లు, కువాడం / కువ్వాడం. విజయనగర సామ్రాజ్యకాలంలో "మెడపట్ల" అంటే వ్యాయామం, మల్లయుద్ధ విశేషాలుగా ప్రయోగించేవారు. మెడ అంటే గొంతు (Neck) పట్లు / పట్టు అంటే పట్టడం. కువ్వాడం లేదా కువాడం వంటి తద్భవ విశేషం 'కపట' శబ్ద జన్యం! అలాగే తలియ > తలి =

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

భోజనపాత్ర – ఇది మరాఠీ శబ్దం.

‘ఢిల్లీభోగాలు” అనే వరివంగడం గురించి శాంతినారాయణ తన ఆత్మకథ ‘రాతిపత్రలలో’ పలుమార్లు ప్రస్తావించారు. “కప్పుర భోగివంటకం గమ్మగసేవడి (ర.రా. 2:13)” అని రఘునాథభూపాలుడు ఒక వరి రకాన్ని చెప్పాడు. దీనినే క్రీడాభిరామములో వినుగొండ వల్లభామాత్యుడు కూడ ఉదహరించాడు. సీతాభోగాలు (ర.రా 2–11) అనే రకాన్ని కూడ రఘునాథుడు చెప్పాడు. వీటిని సంకరం చేయడం ద్వారా “ఢిల్లీ భోగాలు” అనే వంగడం జన్మించింది.

బసేలి / బసినేలి శబ్దం బస + ఆలి అనే అచ్చమైన దేశ్యవిశేష్య శబ్దం (బస = ఉనికిపట్టు, ఆలు > ఆలి = దేశ్యవిశేష్యము)

దుడ్లు (బహువచనం) > దుడ్డు (ఏకవచనం) ఇది కొన్ని సందర్భాలలో తద్భవంగానూ, మరికొన్ని సందర్భాలలో దేశ్యవిశేష్యంగా ఉన్న యుగళశబ్దం. అయితే శాంతినారాయణ దేశ్యవిశేష్యంగానే ఈ శబ్దాన్ని ప్రయోగించారు.

పైటాల / పయిటాల శబ్దానికి ‘పగటి వేళ’ అని అర్థం. ఇది ధ్వని, అర్థపరిణామాలు రెండూ జరిగిన శబ్దం. వర్ణనాశం జరిగి ధ్వని పరిణామంగా పైటాల అయ్యింది. అర్థపరిణామంలో ‘పగటిపూట’ అని అర్థం. అది అర్థసంకోచం జరిగి పయిటాల అంటే కేవలం “మధ్యాహ్న సమయం” అని మాత్రమే అర్థం!

‘మక్కెలు’ అంటే ఎముకలు అని అర్థం. ఎబికె ప్రసాద్ గారు అన్నట్లు పక్కటెముకలు మాత్రం కాదు. ప్రసాద్ గారి అభిప్రాయాన్ని అంగీకరిస్తే అర్థ సంకోచం. కానీ ఎముకలను మక్కెలు అనడమే రాయలసీమ నుడికారం. ఎందుకంటే “మక్కి” అంటే ‘మాంసం లేనిది’ అనే అర్థంలో ప్రాచీన దేశ్యవిశేషణ శబ్దం నుండి ‘మక్కి’ రూపం ఏర్పడింది. ఇప్పటికీ “మక్కి” అంటే ‘తొడ ఎముక’ అనే అర్థం రాయలసీమ నుడికారంలో స్థిరంగా వుంది (Femur = Thighbone). అదేవిధంగా వొర్లడం అనేమాట వర్ణవ్యత్యయం జరగడానికి ముందున్న రూపం ‘వదరు’ – (వొదరుబోతు – వ.బో.వ్యా.) ఇది వర్ణాదేశం కూడా జరిగి

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

వొర్లడం అయ్యింది.

కట్టకడ, చిట్టచివర అనే ఆమ్రేడిత శబ్దాలు కాకుండా కడాకు / కడాన వంటి రూపాలే శాంతినారాయణ ప్రయోగించారు. దాదాపుగా ఆమ్రేడిత రూపాలు శాంతినారాయణ రచనలలో లేవు.

వొయినంగా = ఉపాయంగా

కాసిపుల్ల = చిన్నపుల్ల (కాసీ పుల్లకు ఎలవకాకపోతే)

సులకాగ = సులభంగా

నెర్లు = నెనర్లు

యావల్లన = ఏవిధంగా

వడకలు = ముక్కలు

అలవిగాని = సాధ్యంకాని (అలివి, అలవోక = స్వేచ్ఛగా, అలవు=శ్రమ)

ముడుక్కోవడం = ముడుచుకోవడం

బిగుసుకొని / బిగించుకొని = మౌనంగా ఉండటం

గేరి = వీధి

ఆనెంక = తర్వాత

వనకలగడ్డ = శ్మశానం

ఉలెక్కమాటలు / సుళ్ళకూతలు = అబద్ధాలు

ముజిగుంబరం = దాపరికం

ఇలావర్లు = వివరాలు (వర్ణవ్యత్యయం)

కుల్లాగ = వివరంగా

అక్కుపోయి = అదిరిపడి

మెరవణి = ఊరేగింపు

ఈ శబ్దాలు ధ్వని, అర్థపరిణామాలు జరిగి రాయలసీమ మాండలికంలో చారిత్రక భాషా పరిణామ

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

రీతుల్ని వివరిస్తాయి.

శాంతినారాయణ వాక్యాలు సుదీర్ఘంగా ఉంటాయి. సంశ్లిష్టవాక్యమే ఆయనకు ఇష్టం. మరీ ముఖ్యంగా క్త్వార్థక వాక్యాలే ఆయన సాహిత్యాన్నంతా రాజ్యమేలాయి. "నేను కొడవలి లిక్కితో ముండ్లను నరికేసి, ఈతకొమ్మల అడుగుపక్కనుండె ఈత పీచును తెగ దెంచుకొని, రెండు కాళ్ళ పాదాల కింద రెండు పీచుల్ని చెప్పులుగా వేసుకొని, అవి జారిపోకుండా అదే పీచులతో పాదాలపైన, మెడలకు గట్టిగా బిగిచ్చుకొని, కాలేకాలే న్యాల మింద నడిస్తిని" (ఆత్మకథ - రాతిపత్రల నుండి). ఆయన సాహిత్య సామ్రాజ్యాన్ని క్త్వార్థక క్రియ శాసించింది. ఏక ఛత్రాధిపత్యంగా పరిపాలించింది. ఆయన రాసిన కవిత్వం, నవల, కథ, ఆత్మకథలన్నింటిలో అన్ని రకాల క్రియలకన్నా క్త్వార్థక క్రియ గుత్తాధిపత్యం వహించింది. ఆ తర్వాత చేదర్థకం, తుమున్నర్థకాలు కనిపిస్తాయి.

వారి రచనల్లో సాధారణంగా పేరాగ్రాఫ్ ప్రారంభంలో నామ్నీకరణం కనిపిస్తుంది. ఆ తర్వాత నామ్నీకరణం ఉండదు. కర్మణీవాక్యాలు చాలా ఎక్కువగా కనిపిస్తాయి. ఇలా ఎందుకు బరువుగా ఆయన వాక్యాలు ఉంటాయంటే ఆయన జీవితం కూడ బరువుగా ఉంటుంది కాబట్టి! ఆయన పూర్వాశ్రమంలో అవధానం చేయడం కూడ ఒక కారణం అయివుండవచ్చు. సంస్కృతంలో 'మహావాక్యాలు' ఎక్కువ. సంస్కృత భాష, అవధానాల ప్రభావం కూడ దీనికి కారణాలు కావచ్చు.

శాంతి నారాయణ భాష గురించి చెప్పే సందర్భంలో నెల్సన్ మండేలా చెప్పిన మాటను ఇక్కడ స్మరించుకోవాలి. "If you talk to a man in a langauge he understands, that goes to his head, If to talk to him in his lanaguge that goes to his heart" "మీరు ఒక వ్యక్తితో అతనికి అర్థమయ్యే భాషలో సంభాషిస్తే, అది అతని మెదడుకు చేరుతుంది. అదే అతని భాషలో మాట్లాడితే అది అతని హృదయానికి చేరుతుంది" అని పై ఆంగ్ల వాక్యానికి అర్థం. రాయలసీమ మాండలికం విశ్వరూపాన్ని శాంతినారాయణ రచనల్లో పాఠకుడు దర్శిస్తాడు. ధ్వన్యాకృతిలోని పరిణామం భిన్న కారణాల ఆధారంగా నిర్మాణమవుతుంది. అది మాండలికంలో మరింత స్పష్టంగా ఉంటుంది. ఆ మాండలిక ధ్వన్యాకృతి శాంతినారాయణ చేతిలో సలక్షణంగా రూపొందింది.

రాయలసీమ మాండలికం త్వరితోచ్చారణ ద్వారా, అప్రమాణికత ద్వారా ఏర్పడలేదని చారిత్రకంగా

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page

శాస్త్రీయంతా నిరూపితమవుతున్నది. దానిని వారి రచనల్లో స్పష్టంగా గుర్తించవచ్చు. అనంతపురం ప్రాదేశిక భాషా వర్ణ విజ్ఞానాన్ని ఆయన భాషా ప్రయోగాల్లో స్పష్టంగా గమనించవచ్చు.

1. అచ్చులు:

1.1 వర్ణవ్యాప్తి

అ – అమ్మిడిపొద్దు (మధ్యాహ్నం)

ఆ – ఆయిగాళ్ళు (దిగువ కులాల వృత్తులవారు)

ఈ – ఈసుగాలి (చలిగాలి)

ఐ – ఐన్నూరు (ఐదు నూర్లు / ఐదువందలు)

1.2 పదమధ్య

కడపన – అ – (చివర)

జలారు – ఆ – (స్నానం చేసే స్థలం)

జగితి – ఇ – (అరుగు)

వులెచ్చనీళ్లు–ఎ–నులివెచ్చని నీరు

బసేలి / బసినేలి – ఏ = బస+ఆలు (ఇల్లాలు)

1.3 పదాంత

సులకాగ – అ – (సులభంగా)

ఇలావరిగా – ఆ – (వివరంగా)

యాకమై – ఐ – (సోమరిగా)

కూకో – ఓ – (కూర్చో)

2. హల్లులు

2.1 పదాది

చ– చెక్కాబిక్కిలి (పద్మాసనం)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

డ– డమాకులు (టపాకాయలు)

మ – మట్టసంగా (పద్ధతిగా)

2.2 పదమధ్య

చ– దచ్చిన దేశం (దక్షిణదేశం)

టు – కటువుగా (కఠినంగా)

మా – తీర్థమాడు (ప్రసవించడం)

2.3 పదమధ్య సంయుక్త రూపాలు

శాప్మందు (చేపమందు)

యెత్నము (ప్రయత్నం)

తాత్సారం (నిర్లక్ష్యం)

దరిద్రం (దారిద్ర్యము)

2.4 మూడు వర్ణాల సంయుక్త రూపాలు

గ్ర్యానయింటు (గ్రాంటు)

న్యాయం (న్యాయం)

2.5 ద్విత్వరూపాలు

ముక్కెమంత్రి (ముఖ్యమంత్రి)

అగనాగ్గ (అన్యాయంగా)

2.6 స్వర విశ్లేషం

శక్తి > సెగితి

డ్వాక్రా > డువాకరా

సాధారణంగా సంస్కృత, ఆంగ్ల శబ్దాలు రాయలసీమ మాండలికంలో స్వరవిశ్లేషం కావడాన్ని శాంతినారాయణ ప్రయోగాల్లో స్పష్టంగా చూస్తాము.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

3. వర్ణవ్యత్యయరూపాలు

సరిగిపొద్దు > సగిరిపొద్దు

పగలగొట్టు > పలగ్గొట్టు

4. ఆదాన శబ్దాలను సంస్కృత, సంస్కృతేతర శబ్దాలుగా రూపాంతరం చెందడం శాంతినారాయణ ప్రయోగాల్లోనూ, అనంతపురం జిల్లా మాండలికంలో కనిపిస్తాయి.

మొగము (ముఖమ్), కత (కథ), వెత (వ్యథ) – సంస్కృతం

సుద్దులు, పయనం – ప్రాకృత ప్రాతిపదికలు

ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ రూపాలు అత్యంత ప్రాచీన కాలం నుండీ నేటికీ యథాతథంగా ఉన్నాయి. రాయలసీమ శాసనాలలో కూడ ఈ ప్రయోగాలు ఉన్నాయి. చారిత్రక కాలం నుండి నేటికీ ఏవిధమైన పరిణామం చెందకుండా ఉండటమే ఇక్కడ గుర్తించదగిన ముఖ్యమైన విషయం. శాతవాహన సామ్రాజ్యం తర్వాత విజయనగర సామ్రాజ్యమే స్థానిక జీవితం మీద తీవ్రంగా ప్రభావం చూపింది. ఈ మధ్యలో చాళుక్య, కాకతీయ సామ్రాజ్యాలు స్థానిక జీవితం మీద అంత తీవ్రమైన ప్రభావం చూపించలేదు. సమాజం మీద ప్రభావం చూపలేదంటే దాని అర్థం భాష మీద కూడ ప్రభావం లేదనే కదా! విజయనగర సామ్రాజ్య కాలంలోని స్థానిక అమర నాయాంకర వ్యవస్థ తల్లికోట యుద్ధం తర్వాత పాలెగాళ్ల వ్యవస్థగా స్థిరపడింది. కానీ సమాజంలో ఏవిధమైన ప్రభావవంతమైన పరిణామాలు చోటు చేసుకోలేదు. అందుకే సంస్కృత, ప్రాకృత ప్రాతిపదిక రూపాలు శాసనాలలో ఉన్న విధంగానే మాండలికంలో కూడ యథాతథంగా నిలబడిపోయాయి. అందుకు శాంతినారాయణగారి ప్రయోగాలే ప్రబల నిదర్శనాలు.

పోర్చుగీసు శబ్దం ‘పరంగి’ అనే రూపం మాండలికంలో కనిపిస్తోంది. బొప్పాయిని రాయలసీమలో ‘పరంకాయ’ అంటారు. చారిత్రకంగా రాయలసీమలో పోర్చుగీసులను పరంగీలుగా పిలిచేవారు. మిగిలిన ఆంధ్రదేశమంతా బుడతకీసులుగా వ్యవహరించేవారు. పోర్చుగీసులే మిరప, జామ, బొప్పాయి వంటి సస్యరకాలను భారతదేశానికి పరిచయం చేశారు. పరంగీలు తెచ్చిన కాయ పరంకాయ. ఆయన వాడిన ఢిల్లీభోగాలు, బీగంలప్ప, మెడపట్ల, పరంకాయ, తలి, మక్కి వంటి పదాలు చారిత్రక మాండలికానికి

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

గొప్ప ఆధారాలు. ఇవి చారిత్రక భాషాశాస్త్రానికి కూడ నిదర్శనాలే!

కన్నడ రూపాలు ఎలా దేశీయతను సంతరించుకున్నాయో కూడ శాంతినారాయణ గారి రచనల్లో విస్తారంగా పరిశీలించవచ్చు. ఓళిగలు (బొబ్బట్లు), బేడలు / బేళ్ళు, బీగము (తాళం), గలాట (గొడవ), జలాటు (స్నానం చేసే ప్రాంతం) దుడ్లు (దుడ్డు), దని (యజమాని), సుళ్ళు (అబద్ధాలు). ఆంధ్ర దేశమంతా అలసందలను బొబ్బర్లుగా వ్యవహరిస్తారు. రాయలసీమలో 'అలసంద'ని, కర్ణాటకలో 'అలసందె'గా పిలుస్తారు. ఏది ఏమైనా స్థానిక మాండలికం మీద కన్నడ ప్రభావాన్ని శాంతినారాయణ గారి మాండలిక ప్రయోగాలు నిర్దిష్టంగా నిరూపిస్తున్నాయి. 'అప్ప' అంటే తండ్రి అని అర్థం. ఈ ప్రయోగం కూడ స్థానిక మాండలికంలో విస్తృతంగా నామ శబ్దాల్లో దర్శనమిస్తుంది. ఉదా: నాగప్ప, మునెప్ప. ఇది కూడ కన్నడ భాషా ప్రభావమే.

రాయలసీమ శాసనాలలో మాత్రమే కనిపించే కొలత ప్రమాణాలు సమకాలీన మాండలిక భాషలో ఎలా సజీవంగా ప్రతిఫలిస్తున్నాయో కూడ శాంతినారాయణ రచనలు తెలియజేస్తాయి.

ఖండ్రి

ఐదు పనకలు

మూడు పుట్లు

సెటాకు

అదే విధంగా కొలత ప్రమాణాలలో గ్రాంథిక, కావ్యరూపాలు మాండలికంలో యథాతథంగా వున్నాయని శాంతినారాయణ ద్వారా నిరూపితమౌతోంది. దోసెడు, బెత్తెడు, జానెడు, మూరెడు, బారెడు మొదలైన వాటిని ప్రాచీన కవులంతా ప్రయోగించారు. అందుకే బాలవ్యాకరణంలో **"అంద్వవగాగమంబులు దప్ప అపదాదిస్వరంబు పరంబగునప్పుడు సంధియగు"** అని సూరి సూత్రీకరించాడు. (సం.ప.-11)

జాన + ఎడు = జానెడు

బెత్తె + ఎడు = బెత్తెడు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

మూర + ఎడు = మూరెడు

బార + ఎడు = బారెడు

దోసిలి + ఎడు = దోసెడు (నాగులకట్ట సుద్దులు)

అపదము అంటే పదము కానిది. ప్రకృతి ప్రత్యయాల కలయికతో ఏర్పడేది పదం. స్వతంత్ర ప్రయోగం లేనిది ప్రత్యయం. అదంతం మీద ప్రత్యయం చేరడం వల్ల ఈ రూపాలు ఏర్పడుతున్నాయి. ఇవి మాండలిక రూపాలు కావడం ఇక్కడ ముఖ్యమైన విషయం. చిన్నయసూరి కావ్య భాషా ప్రయోగాల ఆధారంగా సంధి పరిచ్ఛేదంలోనే గాక తద్ధిత పరిచ్ఛేదంలో మళ్ళీ ఒకసారి వీటి గురించి ప్రత్యేకంగా చెప్పాడు. **"మానార్థంబున కేకత్వంనందెడు వర్ణకంబగు"** (త.ప. -25) అని చిన్నయసూరి సూత్రీకరించాడు. ఇక్కడ తద్ధిత వృత్తిలో తూమెడు, ముంతెడు, వీసెడు, కుండెడు వంటి రూపాలను ఉదాహరించాడు. ఇవి శాంతినారాయణ 'సాధన' నవలలో మాండలికంగా కనిపిస్తాయి. ఈ తద్ధితరూపాలలో 'ఎడు' ప్రత్యయం చేరుతుంది అనే సూత్రార్థానికి కావ్యప్రయోగాలకు మాండలిక రూపాలు కూడ మద్దతు ఇస్తుండటమే ఇక్కడ గమనించవలసిన ప్రధానాంశం. సంధి పరిచ్ఛేదంలోని 11వ సూత్రం ప్రకారం 'తూము' అనే స్త్రీసమానికి 'ఎడు' ప్రత్యయం వస్తోంది. అదేవిధంగా 'నాగులకట్ట సుద్దులు' ప్రయోగాలలో దోసెడు, పిడికెడు ప్రయోగాలను తద్ధిత పరిచ్ఛేదంలో **"ఎడు వర్ణకంబు పరంబగునపుడు లివర్ణం లోపించు"** ప్రకారం (26) 'లి' ప్రత్యయం లోపిస్తుంది అనే చిన్నయసూరి అభిప్రాయాన్ని ప్రాచీన కావ్యాలే కాక రాయలసీమ మాండలికం కూడ నిరూపిస్తోంది.

పిడికిలి + ఎడు = పిడికెడు (నాగులకట్ట సుద్దులు)

దోసిలి + ఎడు = దోసెడు (సాధన)

ఇది రాయలసీమ మాండలికంలోని గ్రాంథిక లక్షణాన్ని పట్టి చూపిస్తోంది. అంతేగాక రాయలసీమలో లభించిన శాసనాలలో ఈ కొలత ప్రమాణాలు ఇలాగే వున్నాయి. ఇప్పటికీ ఏవిధమైన మార్పులు జరగకపోవడం అద్భుతం. "ఎడు" ప్రత్యయ ప్రయోగాలలో శాంతినారాయణ 'గ్లాసెడు' అనే మాటను వాడారు. కుండ, దోసెడు, జాన, బెత్తె వంటివి దేశ్యశబ్దాలు. కానీ 'గ్లాసు' అన్యదేశ్యం! గ్లాసు అనే ఆంగ్ల

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

శబ్దానికి కూడ రాయలసీమలో 'ఎడు' వర్ణకం వుండటాన్ని శాంతినారాయణ గుర్తించారు. మరాఠీ శబ్దమైన 'లోటా' అనంతపురం జిల్లా మాండలికంలో చాల ప్రసిద్ధం. (కడవ, కుండ వంటి పాత్రల లాంటి 'చెంబు' శబ్దానికి కూడ ఈ మాండలికంలో 'ఎడు' ప్రత్యయం చేరుతుంది). గ్లాసుకు ప్రత్యామ్నాయంగా 'లోటా' ప్రయోగం వారి రచనలలో కనిపించకపోవడం నిజంగా ఆశ్చర్యం.

తెలుగు సాహిత్యంలోని నన్నయవంటి ఒకరిద్దరు తప్ప దాదాపుగా ప్రముఖ కవులందరూ రాయలసీమ సమాజంతో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ భౌతిక సంబంధం ఉన్నవారే! వారు బ్రాహ్మణులైనప్పటికీ శూద్రపాలకుల పోషణలోని వారే! శూద్ర, దళిత భాషే రాయలసీమ మాండలికం అనే మౌలికాంశం అవగాహన కలిగితే ఈ విషయం మరింత స్పష్టంగా అర్థమవుతుంది. కేవలం రెండుశాతం మాత్రం ఉన్న బ్రాహ్మణులకంటే తొంభైఎనిమిది శాతం బ్రాహ్మణేతర సమాజం రాయలసీమలో ఉంది. అందుకే కావ్యభాషారూపాలు మాండలిక రూపాలుగా కూడ పరిణమించాయి. శాంతినారాయణ గారి జీవద్భాషా ప్రయోగాల పుణ్యమా అని రాయలసీమ మాండలికం బ్రాహ్మణేతర మాండలికమని స్పష్టమవుతోంది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే శ్రామిక మాండలికమని నిరూపితమవుతోంది. అందుకే రాయలసీమ మాండలికం గ్రాంథికభాషకు సమీపంగా ఉంటుందనే పరిశోధకుల అభిప్రాయాన్ని కూడ ఇక్కడ పరిశీలించాలి. ఎనిమిది వందల సంవత్సరాల కింద అమరనాయంకర విధానం ఏర్పడి, తల్లికోట యుద్ధం తర్వాత, పాలెగాళ్ల వ్యవస్థగా మారి, బ్రిటీష్‌పాలనలో ఫ్యాక్షన్ వ్యవస్థగా మారింది. ఈ వ్యవస్థకు పేర్లు ఏవి ఉన్న దాని మౌలిక స్వభావం సంపదనిచ్చే వనరులను తన గుప్పిట్లో పెట్టుకోవడమే. ఆ సంపద నిచ్చే ఉత్పత్తి కులాల పోషణలోనే బ్రాహ్మణులు కావ్యాలు రాశారు. అందుకే కావ్యభాషా రూపాలు మాండలిక రూపాలుగా స్థిరపడ్డాయని శాంతినారాయణ రచనలు సాక్ష్యం చెబుతున్నాయి. 'సాధన', 'పెన్నేటి మలుపులు' నవలలు చెప్పిన ఫ్యాక్షన్ స్వభావాన్ని అర్థం చేసుకుంటే మాండలిక పదాల వినిమయంలోని సామాజిక భాషా పరిణామం కూడా అర్థమవుతుంది. సమాజాన్ని వ్యక్తీకరించేది భాషే! తొంభై ఎనిమిది శాతం ఉన్న ఉత్పత్తి కులాల జీవితాన్ని ఉత్పత్తి కులాల మాండలికమే వ్యక్తీకరిస్తుంది. అందుకే అనేక సందర్భాల్లో గ్రాంథిక భాష, రాయలసీమ మాండలికం ఒకేవిధంగా ఉండడాన్ని గుర్తిస్తాం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

అదేవిధంగా 'సాధన' నవలలో కనిపించే 'ఠీవి' (వైభవం) అనేది దేశ్య విశేషణం. మరాఠీ రూపమైన 'ఠేవ' నుండి వచ్చిన రూపం. 'ఠీవి' మహాప్రాణం అయినందువల్ల ఇది సంస్కృత జన్యమని పొరబడుతారు. కానీ ఇది మరాఠీ జన్యరూపం.

'సాధన' నవలలో 'సరిగోరు' శబ్దం వుంది. సరిగోరు శబ్దం వెనకనున్న సామాజిక నేపథ్యాన్ని నవలలో చాలా విస్తృతంగా చర్చించారు. 'పంటలో సగము కోరు' అని అర్థం. కావ్యభాషలోని 'సంగోరు' శబ్దానికి తుల్యరూపం. కావ్యభాషాశబ్దం తద్భవం, దేశ్యం కలిసిన ద్వయ రూపమని నిఘంటువులు చెబుతున్నాయి. **'అన్యంబులకు సహిత మిక్కార్యంబులు కొండొకచోఁగానంబడియెడి'** (సం.ప. –39) అని చిన్నయసూరి సూత్రరచన చేసి వృత్తిలో 'సగము + కోరు = సంగోరు' అని సంధిచేశారు. సరిగోరు, సంగోరు రెండింటికీ "పంటలో సగము కోరు" అనే అర్థం వుంది. 'సరిగోరు' మాండలిక రూపమని వ్యాకరణకారుడు పట్టించుకోకపోయి వుండవచ్చు. 'సగము+కోరు' అనే అర్థంలో కవిత్రయ ప్రయోగాన్ని సూరి స్వీకరించి వుండవచ్చు. కానీ 'సంగోరు' రూపాన్ని సరి+కోరుగా కూడా విభజిస్తే 'సరి' శబ్దం కూడ 'సగము' అనే అర్థంతో ఏకంగా నన్నయ ప్రయోగమే కనిపిస్తోంది. "… అవి దీనికి సరిగావు.[1] (శ్రీ.మ.భా – స.ప. 1–60) అని నన్నయ ప్రయోగం వుంది. అదేవిధంగా శ్రీనాథుడు ఈ శబ్దానికి బహువచనం కూడ ప్రయోగించాడు చూడండి. ".... సరులు లేని దృక్కంజన శాబకముల[2] (శృ.నై. –3). అనే ప్రయోగాల ప్రకారం 'సంగోరు' లోని 'సరి' శబ్దానికి కూడ 'సగము, సమానం' అర్థంలోనే కవులు ప్రయోగించారు. అంటే రాయలసీమ మాండలికంలోని ప్రాచీన స్వభావం ఇంకా సజీవంగా ఉందని సరిగోరు శబ్దం తేల్చి చెబుతోంది. ఆ రోజులలో దీనికి బహువచన రూపం కూడా ఉన్నట్లు నైషధం మరొక ఆధారమిస్తోంది. గణిత శాస్త్రంలో సమానం, సరి బేసి అనే పదాలు ఉండటం అందరికీ తెలిసిన విషయమే! జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి. నారాయణ రెడ్డి ఒక సినిమాలో 'సమానం', 'సగం' అనే అర్థం లోనే "సరిలేరు నీకెవ్వరు" అని ఒక పాట రాశారు. (దానవీరశూరకర్ణ) నీకు ఎవ్వరూ సమానం కాదు అనే మాటకు అర్థం. ఇప్పటికీ రాయలసీమ మాండలికంలో సరిగోరు శబ్దం సజీవంగా నిలిచేవుంది. దీనికి 'సాధన' నవలే సమకాలీన సాహిత్య ఆధారం. జాతి గర్వపడే మహోన్నత వ్యాకరణ కారుడు చిన్నయ సూరి సంధి ప్రయోగంలో పొరబడ్డాడని చెప్పి ఆయనను విమర్శించడం లేదు. ఆయన చెప్పిన సగము + కోరు అనే ప్రాతాది రూపమే గాక సరి+కోరు అనే ప్రాతాది సరళాదేశ రూపం కూడ ఉంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

దీనికి మాండలికం, కావ్యప్రయోగాలు వున్నాయని చెప్పడమే నేను చేస్తున్న పని. వ్యవసాయిక శబ్దమైన 'సరిగోరు' అంటే పండిన పంటలో సగభాగం! 'పాలికాడు' లాంటి వ్యవసాయక రూపమే సరిగోరు! మనం ఒక విషయాన్ని గుర్తు చేసుకోవాలి. సృజనకారుడు సృష్టించాకే వ్యాఖ్యాతలు, వ్యాకరణకారులు, లక్షణకారులు వ్యాఖ్యానాలు, వ్యాకరణాలు రాస్తారు! శాంతినారాయణ మాండలిక వైభవాన్ని పరిశోధకులు ప్రత్యేకంగా పరిశోధించాల్సిన అవసరాన్ని ఈ మాండలిక రూపాలు తెలియజేస్తున్నాయి.

భాషాశాస్త్రం దృష్ట్యా రాయలసీమ మాండలికాన్ని ఎనభయ్యవ దశకం నుండి శాంతినారాయణ గారు తప్ప మరొక రచయిత ఇంత నిర్దిష్టంగా ప్రయోగించడం కనిపించదు. రాయలసీమ మాండలిక క్రియారూపాలు ఎక్కువగా గ్రాంథిక రూపాలుగా వుంటాయి! ఉదా: వచ్చినాడు, తిట్టినాడు, కొట్టినాడు అని రాయలసీమలోని పల్లెప్రజలు వ్యవహరిస్తారు. శాంతినారాయణ గారి పాత్రలూ అలాగే ఉచ్ఛరించాయి. అయితే సమకాలీన మరొక స్థానిక రచయిత రచనల్లో కన్నడ ప్రభావంతో క్రియా శబ్దాలు కూడ అక్కడక్కడ కనిపిస్తాయి. 'ఇడిసి' ప్రత్యయం క్రియలో ఉంటుంది. ఉదా: వచ్చిడిసినాడు, తిట్టిడిసినాడు, కొట్టిడిసినాడు. ఇది కర్నాటక సరిహద్దుల్లోని భాష. ఆరచయిత ఉద్యోగరీత్యా కర్నాటకా సరిహద్దు ప్రాంతంలో ఎక్కువగా జీవించారు. అందుకే ఈ 'ఇడిసి' ప్రత్యయం ఆయన వాక్య ప్రయోగాలలో చేరింది. కొన్నిసార్లు క్రియాధాతురూపాలూ ఆయన రచనల్లో అడపదడపా కనిపిస్తాయి. ఉదా: వచ్చె, తిట్టె, కొట్టె. అయితే శాంతినారాయణ కూడ కర్నాటక సరిహద్దు ప్రాంతమైన రాయదుర్గంలో చాలాకాలం ఉన్నారు. మూడు దశాబ్దాల పాటు అక్కడ నివసించినప్పటికీ సహజమైన రాయలసీమ మాండలిక క్రియారూపాలే వారి రచనల్లో ఉండటం విశేషం. ప్రాచీన రాయలసీమ కవులు మాండలిక క్రియ రూపాలనే ప్రయోగించడం గమనించదగిన ముఖ్యమైన విషయం. ఈ అంశమూ రాయలసీమ మాండలికానికున్న గ్రాంథిక లక్షణాన్ని తెలియజేస్తోంది.

కొన్ని దశాబ్దాల క్రితం ఆధునిక మధ్యాంధ్ర భాషా శాస్త్రవేత్తలు, పాత్రికేయ మేధావులు, మధ్యాంధ్ర కవులు, రచయితలు ప్రామాణికభాష అనేది ఒకటుంటుందని, దానికి మాండలిక రూపాలు ఉ ంటాయని వాదించారు. సిద్ధాంతం చేసి మరీ పుస్తకాలు రాశారు. అయితే ప్రమాణభాష అనేది ప్రాదేశిక ఆధిపత్యాన్ని, సామాజికాధిపత్యాన్ని, కులాధిపత్యాన్ని ప్రకటిస్తుంది. ఫలానా ప్రాంతం వారిదే ప్రామాణికం,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఫలానా కులంవారిదే ప్రమాణ భాష అని చెప్పడం ప్రజాస్వామ్య భావనకు విరుద్ధం. మధ్యాంధ్రభాష ప్రామాణిక భాషగా అంగీకరిస్తే ఉత్తరాంధ్రకు చెందిన గురజాడ, తెలంగాణ రచనలు రాయలసీమలోని రచనల భాష అప్రమాణికమని ఒప్పుకున్నట్లే. ఆ మాండలికాలను అవమానించినట్లే. ఆధిపత్యాన్ని అంగీకరించినట్లే కదా! దీనిని ఎదిరించడానికే ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమాలు, కుల అస్తిత్వ ఉద్యమాలు తీవ్రంగా పోరాడుతున్నాయి. ఏ మాండలికమైనా ప్రామాణిక భాషనే అనే నిర్దిష్టమయిన అభిప్రాయం గురజాడకున్నది. ఈ అవగాహన తెలుగు ప్రజలకింకా అలవాటు కాలేదు. రచయితలకు వంట బట్టలేదు.

ప్రాదేశికమైన భాషాభివ్యక్తులకు ప్రాసంగికత ఉండదా? యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా దేశాలలోని ఆంగ్లభాష ఉచ్చారణలో, పదాలలో, స్పెల్లింగ్‌లలో హస్తిమశకాంతర మైన వైవిధ్యం ఉంటుంది. ఆంగ్లభాషకు మూల ప్రాంతమైన యునైటెడ్ కింగ్‌డమ్‌దే నిజమైన ప్రామాణిక భాష, అమెరికా భాష ప్రామాణికం కాదంటే అగ్రరాజ్యం ఒప్పుకుంటుందా! ప్రాంతాల మధ్య, దేశాలమధ్య సాంస్కృతిక వైవిధ్యమే ఉంటుంది తప్ప ప్రామాణికత, అప్రమాణికతలు ఉంటాయా? ప్రామాణిక భాష అనే వాదనను అంగీకరించడమంటే ప్రాదేశికాధిక్యతను అంగీకరించడమే! నిన్న మధ్యాంధ్ర భాష, నేడు తెలంగాణాల భాషలే గొప్పవి మిగిలిన భాషలు అప్రమాణికమైనవని అంగీకరించాల్సి వస్తుంది.

కొంతమంది రచయితలు మాండలికం పేరుతో కృతక మాండలికం రాసారు, రాస్తున్నారు. వాడుక రూపాల్ని గ్రామ్యీకరించి మాండలికమని బుకాయిస్తున్నారు. కానీ శాంతినారాయణ సహజ సుందరమైన మాండలికాన్ని ప్రయోగించడంలో నిష్ణాతులు. తెలుగు నుడికారమంటే ద్రావిడ నుడికారం. తమిళ కన్నడ రాష్ట్రాలతో సరిహద్దు ప్రాంతమైన రాయలసీమ మాండలికమే నిజమైన తెలుగు నుడికారమని శాంతినారాయణ రచనలు ప్రకటిస్తున్నాయి. రాయలసీమ మాండలికం చారిత్రక భాషా శాస్త్రానికి గొప్ప ఆధారమని నిరూపిస్తున్నాయి. రాయలసీమ మాండలికం కావ్య భాషకు సమీపంగా వుంటుందని కూడా స్పష్టమౌతోంది. ఈ క్రమంలో రాయలసీమ మాండలికం శ్రామిక కులాల మాండలికమని సాధికారికంగా, చారిత్రకంగా నిరూపితమౌతోంది. ఎక్కడా ప్రమాణనుడి ఉండదు. ప్రాంతీయ నుడి మాత్రమే ఉంటుందని శాంతినారాయణ 'సాధన' నవల అడుగుడుగునా ప్రకటిస్తుంది. ఆధిపత్య వాదమైన ప్రామాణిక భాష అనే భావనను కూకటివేళ్లతో శాంతినారాయణ కూల్చివేశారు.


Cover Page

International Journal of Multidisciplinary Educational Research
ISSN:2277-7881(Print); Impact Factor :10.16(2026); IC Value:5.16; ISI Value:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

రాయలసీమ భాష ఎంత రుచిగా వుంటుందో తెలియడానికి శాంతినారాయణ మాండలిక భాషే నిదర్శనం. రాయలసీమ భాషకు ఊపురులూదిన ఆధునిక రచయితలలో శాంతినారాయణ ఒక తురుపు ముక్క. సమకాలీన సమాజాన్ని అధ్యయనం చేయడానికి ఆధారం మాండలికం ఒక లెక్క.

సంకేత సూచి

త.ప : తద్ధిత పరిచ్ఛేదము

వ.బో.వ్యా : వదరబోతు వ్యాసాలు

ర.రా : రఘునాథ రామాయణము

శ్రీ.మ.భా : శ్రీ మదాంధ్ర మహాభారతము

శృ.నై : శృంగార నైషధము

స.ప : సభాపర్వము

సం.ప : సంధి పరిచ్ఛేదము

పాదసూచికలు

1) సురపతి యమ వరుణ ధనే

శ్వర కమలాసనుల దివ్యసభలెల్ల నరే

శ్వర చూచితి నవి దీనికి

సరిగావత్యంత విభవ సౌందర్యములన్ (సభాపర్వము 1-60)

(ధర్మరాజా! దేవేంద్ర, యమ, వరుణ, కుబేర, బ్రహ్మదేవుల దివ్యసభలను నేను చూశాను. అవేవీ ఐశ్వర్యంలోగానీ, సౌందర్యంలో గానీ నీ సభకు సమానం కాదు).

2) ఇరులు గెలిచిన యంతః పురేందుముఖుల

………………………………

………………………………

సరులు లేని దృక్కంజన శాబకముల (శృంగార నైషధము - 3.90)

సరులు = సదృశ్యములు / సమానములు